
ప్రజాశక్తి





అర్హులకు పింఛన్లు ఇవ్వండి..

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి : అర్హులందరికీ పెంచన్లు ఇవ్వాలని కోవూరు ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. గురువారం అసెంబ్లీలో ఆమె ప్రసంగించారు. కోవూరు నియోజకవర్గంలో అనర్హులకు అనేక మందికి పింఛన్లు వస్తున్నాయని, అర్హులకు అందడం లేదన్నారు. వాటిని పరిశీలించి న్యాయం చేయాలన్నారు. గత ప్రభుత్వంలో అనేక మంది అనర్హులకు ఇచ్చారన్నారు. నిత్యం సచివాలయాల్లో కొత్త పెంచన్ల కోసం దరఖాస్తులు వస్తున్నాయని, వాటిపై అధికారులు స్పందన ఉండడం లేదన్నారు. కోవూరు నియోజకవర్గంలో అనేక ప్రాంతాల్లో ఇలాంటి సమస్యలున్నాయన్నారు. అసెంబ్లీలో ఆమె మాట్లాడిన దానికి మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ సామాజిక భద్రత కింద ఎన్‌టిఆర్ భరోసా పింఛన్లు అందిస్తున్నామన్నారు. అర్హులందరికీ పింఛన్లు కృషిచేస్తామని తెలిపారు. అనర్హులకు గుర్తించి తొలగిస్తామని తెలిపారు. బడ్జెట్‌పై ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రానికి సిఎం ఒక వరం అన్నారు. బడ్జెట్ సమపాళ్లలో ఉందన్నారు. కోవూరు నియోకవర్గంలో 2,700 ఎకరాల్లో విస్తరించిన ఇఫ్కో కిసాన్ సెజ్ లో పరిశ్రమలు పెట్టేలా పారిశ్రామికవేత్తలను ఒప్పించాలని కోరారు.



అసెంబ్లీలో మాట్లాడుతున్న వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి

పల్లె..పట్టణాల్లో 'ప్రజాపోరు'..!

ప్రజలు నిత్యావసర ధరలు..ట్రూ అప్ ఛార్జీలు, స్మార్ట్ మీటర్లు వంటి వాటితో ఇబ్బందులు పడుతున్నారు.. ప్రభుత్వం తమ విధానాలు మార్చు కోవాలని.. లేదంటే పోరాటాలు ఉధృతం చేస్తామని సిపిఎం నేతలు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈనెల 8 నుంచి 14 వరకు జిల్లా వ్యాపితంగా సాగిన ' ప్రజాపోరు ' కార్యక్రమం ముగిసింది. గురువారం నెల్లూరులో భారీ ర్యాలీ నిర్వహించి, కలెక్టరేట్ వద్ద ధర్నా చేశారు. జిల్లా వ్యాపితంగా అన్ని మండల కేంద్రాల వద్ద పెద్ద ఎత్తున ధర్నాలు చేపట్టారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా పెద్ద ఎత్తున సిపిఎం నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఇది ఆరంభమేనని.. ప్రభుత్వ తీరు మారకంటే ముందు ముందు ఉధృత పోరాటాలు నిర్వహిస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

- వర్షంలో కదంతొక్కిన సిపిఎం నేతలు, కార్యకర్తలు
- ఇది ఆరంభమే.. మున్ముందు పోరాటాలు ఉధృతం..
- సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్



కలెక్టరేట్ వద్ద జరిగిన ధర్నాలో మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు

దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ రంగ సంస్థలను, వనరులను, సంపదను కార్పొరేట్ కంపెనీలకు కట్టబెడుతున్నదని, వక్ఫ్ బోర్డు చట్ట సవరణల పేరుతో మత చిచ్చులు పెట్టేందుకు ప్రయత్నం చేస్తున్నదని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ విమర్శించారు. సిపిఎం ప్రజాపోరు ముగింపు సందర్భంగా గురువారం ప్రజలు, ప్రజా సంఘాలు, కార్మిక సంఘాలు, మేధావులతో కలిసి గాంధీ బొమ్మ సెంటర్ నుంచి వి.ఆర్.సి సెంటర్ మీదుగా కలెక్టరేట్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. కలెక్టరేట్ ఎదుట నిర్వహించిన ధర్నాకు సిపిఎం నగర కమిటీ కార్యదర్శి వర్గ సభ్యులు జి.నాగేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి మూల రమేష్,నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు మాట్లాడారు. సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 8వ తేదీ నుంచి 14వ తేదీ వరకు నగర నియోజకవర్గ పరిధిలోని అన్ని వార్డుల్లో సిపిఎం ప్రజా పోరు సాగించిందన్నారు. ఈ ఆయా డివిజన్లో ప్రజలు ఎదుర్కొంటున్న తీవ్రమైన సమస్యలను పార్టీ గుర్తిం చిందన్నారు. వాటిని జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరనున్నట్లు తెలిపారు. విభిన్నజాతులు కలిగిన భారత దేశంలో జమిలి ఎన్నికల నిర్వహించాలని బిజెపి ప్రభుత్వం చూస్తుందని, అది ప్రజా స్వామ్యంలో నియం తత్వానికి దారితీస్తుందన్నారు. వక్ఫ్ బోర్డు చట్ట సవరణలు, జమిలి ఎన్నికల ప్రతిపాదనలను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న టిడిపి ప్రభుత్వం ఎన్నికల సమయంలో చేసిన హామీల మేరకు ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ట్రూ అప్ చార్జీల పేరుతో రూ. 17 వేల కోట్లు అదనపు భారాన్ని ప్రజలపై మోపే చర్యలు చేపట్టడం సరికాదన్నారు. గతంలో బాదుడే బాదుడు అని ఉపన్యాసాలు చెప్పి ఇప్పుడు మళ్లీ అదే రకమైన విధానాలు వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. కష్ణపట్నం కోర్టు కంటైనర్ టెర్మినల్ పునరుద్ధరించాలని కోరారు. నగర నియోజకవర్గంలో సమస్యలు కుప్పలు కుప్పలుగా అపరిష్కతంగా మిగిలి ఉన్నాయన్నారు. ఒక్క వార్డులో కూడా తాగేందుకు సురక్షితమైన మంచినీరు కొళాయిలలో సరఫరా కావడం లేదని అన్నారు. కలుషిత మంచినీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. నగరంలో 70శాతం పైగా రిజిస్ట్రేషన్ పట్టాలు లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తక్షణమే రిజిస్ట్రేషన్ పట్టాలు ఇవ్వాలన్నారు. దోమల నివారణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో దశల వారీగా ప్రజా పోరాటాలు, ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.



నగరంలో సిపిఎం నాయకుల ప్రదర్శన దృశ్యం

అధికారుల తీరుపై నాయకుల ఆగ్రహం

అనంతరం ప్రజా సమస్యలపై కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం సమర్పించేందుకు కలెక్టర్ చాంబర్ వద్దకు వెళ్లారు. ఎక్కువ సమయం బయటే నిలబెట్టి లోపలికి వెళ్లేందుకు అనుమతించగా పోవడంతో వందలాది మంది ప్రజలు బయట వేచి ఉన్నారు. దీంతో లోపలికి అనుమతించపోవడం సరికాదని, ఇలా వ్యవహరించడం సరికాదని సిపిఎం జిల్లా కమిటీ నాయకులు కలెక్టరుకు సూచన చేశారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించేందుకు కృషి చేస్తారన్న ఆలోచనతో వర్షంలో సైతం భారీగా తరలివచ్చిన నగర ప్రజలు, సిపిఎం శ్రేణులు ధర్నా అనంతరం కలెక్టర్‌ను కలిసేందుకు వెళ్తే కనీసం స్పందించకపోవడం దారుణమన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. మోహన్ రావు,మాదాల వెంకటేశ్వర్లు, నగర కార్యదర్శి వర్గ సభ్యులు జీ.నాగేశ్వరరావు, షేక్.మస్తాన్ బి, పి. సూర్యనారాయణ,కాయంబు శ్రీనివాసులు, నగర కమిటీ సభ్యులు బీపీ నరసింహ, మూలం ప్రసాద్, కత్తి పద్మ, షేక్ రషీద్, అత్తిమూరు శ్రీనివాసులు, ఎన్ వి సుబ్బమ్మ, ఎం చిరంజీవి, కే. ఏమేలు,కె. చెంగయ్య,అల్లంపాటి శ్రీనివాసులు రెడ్డి, ఆవుల పెంచలయ్య, షేక్ ఫయాజ్, షేక్ జాఫర్ అలీ, పి. వేణు మరియు టి. శివకుమారి, టి. భాగ్యమ్మ,శాఖా కార్యదర్శులు పార్టీ సభ్యులు ప్రజాసంఘాల కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :నిరుపేదలకు ఇళ్ల స్థలాలివ్వాలని సిపిఎం నాయకు లు డిమాండ్ చేశారు. ప్రజా పోరులో భాగంగా సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో తోటపల్లిగూడూరు తహశీల్దార్ కార్యాలయం వద్ద గురువారం ధర్నా జరిగింది. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మంగళం పుల్లయ్య , మండల కార్యదర్శి ఈపూరు లక్ష్మయ్య మాట్లాడారు. సిపిఎం మండల కమిటి సభ్యులు బండి సౌరి, పచ్చా మధు, మారుబోయిన రాజా, మోచర్ల రాధయ్య, ఇన మాల కొండయ్య, ఉండ్రాళ్ళ శీనయ్య, వేగూరు వెంక య్య , భూ పోరాట కమిటీ సభ్యులు కాల్తీ రెడ్డి రమణ మ్మ, ప్రభావతమ్మ చిన్నబ్బయ్య, నాగభూషణం, కంది పాటి రమణమ్మ, అజ్మ ఉన్నారు.

ప్రజాశక్తి -గుడ్లూరు :పెంచిన విద్యుత్ ట్రూ అప్ ఛార్జీలను ప్రభుత్వమే భరించాలని సిపిఎం గుడ్లూరు మండల కన్వీనర్ జి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు.సిపిఎం ప్రజా పోరు ముగింపు సందర్భంగా గురువారం రెవెన్యూ కార్యాలయంవద్ద జరిగిన ధర్నాలో ఆయన మాట్లాడారు. అనంతరం ధర్నా అనంతరం తహశీల్దార్‌కు వినతిపత్ర అందజేశారు.సిపిఎం మండల కార్యదర్శి పూడిపర్తి .జనార్ధన్ మండల కమిటీ సభ్యులు ఎంవి రమణ, అట్ల అనిల్, పి. చెంచయ్య, గుడి రవీంద్ర, మల్లె సింహగిరి అచ్చి అనంతయ్య బాలు ఆదిశేషయ్య, ముత్యాల ఆదే య్య, శ్రీపతి దయాకర్, శ్రీపతి వెంకయ్య, దారా శివయ్య, పాల్గొన్నారు.



నెల్లూరు రూరల్లో..



తోటపల్లి గూడూరులో..

ప్రజాపోరులో భాగంగా గుర్తించిన సమస్యలను పరిష్కరించాలని తహశీల్దార్ జి స్వర్ణ, ఎంపిడిఒ వై వెంకటేశ్వరరావులకు వినతిపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో పొట్లూరు రామచంద్రయ్య ఎస్ విజయలక్ష్మి కార్యకర్తలు పాల్గొన్నారు.

నెల్లూరు రూరల్లో : రూరల్ మండల పరిధిలో అపరిష్కృతంగా ఉన్న ప్రజా సమస్యలకు ప్రభుత్వం పరిష్కారం చూపించాలని సిపిఎం రూరల్ మండల కమిటీ డిమాండ్ చేసింది. గురువారం సిపిఎం రూరల్ మండల కమిటీ ఆధ్వర్యంలో రూరల్ తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి అనంతరం తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఆలూరు తిరుపాలు, అల్లాడి గోపాల్ మాట్లాడారు.



గుడ్లూరులో..

అయోడిన్‌పై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి -నెల్లూరు : ఆశీర్వాద్ స్మార్ట్ ఇండియా ప్రోగ్రామ్‌లో భాగంగా ఐటిసి లిమిటెడ్ సహకారంతో ఇన్ స్టిట్యూట్ ఆఫ్ గ్లోబల్ డెవలప్ మెంట్ అయోడిన్ లోపం గురించి విద్యార్థులకు గురువారం చైతన్యం కలిగించారు. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకొనే పద్ధతుల పై పాఠశాల విద్యా కార్యక్రమాన్ని నిర్వహించింది. వెంకటాచలం మండలంలోని జెడ్‌పి స్కూల్లో అయోడిన్ ఆహారం యొక్క ప్రాధాన్యతపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. మంగళగిరిలోని ఎయిమ్స్ సీనియర్ రెసిడెంట్, కమ్యూనిటీ అండ్ ఫ్యామిలీ మెడిసిన్ విభాగం వైద్యులు డాక్టర్ వీసమ్ అనంత అయోడిన్ డెఫిషియెన్సీ డిజార్డర్స్ (ఐడిడి) యొక్క ప్రాధాన్యతనుతెలిపారు. ఐటిసి లిమిటెడ్ న్యూట్రిషన్ సైన్సెస్ విభాగ హెడ్ డాక్టర్ అగాథా బెట్సీమాట్లాడారు.



కేన్సర్ స్క్రీనింగ్ సర్వే పర్యవేక్షణ

ప్రజాశక్తి - లింగసముద్రం :మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ఎన్ సిడి 3.0 కేన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమం ప్రారంభించారు. గురువారం లింగసముద్రంలో మండల వైద్యాధికారి డాక్టర్ రమేష్ ప్రారంభించి సర్వేను పర్యవేక్షించారు. పెద్దపవనిలో డాక్టర్ అనురాధ సర్వే కార్యక్రమాన్ని ప్రారంభించి సిబ్బందితో సర్వే చేయించడంతో పాటు పర్యవేక్షించారు.డాక్టర్ రమేష్ మాట్లాడారు. అసంక్రమిత వ్యాధులు ముఖ్యంగా మధుమేహం, రక్తపోటు,రొమ్ము క్యాన్సర్,ఓరల్ క్యాన్సర్,గర్భాశయ క్యాన్సర్ ముందస్తు పరీక్షలు చేసి ప్రజలకు అవగాహన కల్పిస్తారని అన్నారు.



'నారాయణ'లో ప్రత్యేక వైద్య శిబిరం

ప్రజాశక్తి-నెల్లూరు : డయాబెటిస్ డేని పురస్కరించుకొని నగరంలోని నారాయణ వైద్యశాలలో ప్రత్యేక వైద్య శిబిరం, ఫుట్ క్లీనిక్‌ను గురువారం ఏర్పాటు చేసి ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ముందుగా నారాయణ వైద్యశాల యాజమాన్యం ప్రత్యేకంగా రూపొందించిన డయాబెటిక్ చెకప్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. వైద్యశాల జనరల్‌మెడిసిన్ వైద్యురాలు డాక్టరు మల్లి దొరసానమ్మ, జనరల్ మెడిసిన్ వైద్యులు డాక్టరు మేరిగ రాజేష్, .కంటి వైద్యనిపుణులు డాక్టరు ఆర్.సుద జనరల్ సర్జరీ విభాగాధిపతి డాక్టరు వి.మహిధర్‌రెడ్డి, నారాయణ వైద్యశాల మెడికల్ సూపరింటెండెంట్ డాక్టరు బి.హరిప్రసాద్‌రెడ్డి మాట్లాడారు. జనరల్‌మెడిసిన్ వైద్యులు డాక్టరు వి.మహేష్ పాల్గొన్నారు.అనంతరం నారాయణ ఎండోక్రై నాలజి వైద్యులు డాక్టరు టి.సునంద, డాక్టర్ సిద్దు నిఖిత్ చక్కెర వ్యాధిపై అవగాహన సదస్సు నిర్వహించారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న వైద్యులు

పటిష్టంగా సాగునీటి సంఘాల ఎన్నికలు

ప్రజాశక్తి-నెల్లూరు :జిల్లాలో సాగునీటి సంఘాల ఎన్నికలను పక్కాగా నిర్వహించేందుకు అధికారులు సిద్ధం కావాలని నెల్లూరు రెవెన్యూ డివిజనల్ అధికారి అనూష అన్నారు. గురువారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో సాగునీటి సంఘాల ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలక్షన్ అధికారులు, అసిస్టెంట్ ఎలక్షన్ అధికారులకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. . ఆర్‌డిఒ అనూష మాట్లాడారు. డిఇ అంకమ్మరావు, డిఇలు, ఏఇలు, తహశీల్దార్లు, డిప్యూటీ తహశీల్దార్లు పాల్గొన్నారు.


ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు పట్టణ టిడిపి మాజీ అధ్యక్షులు పిడికిటి .వేంకటేశ్వర్లు దాతృత్వం చాటుకున్నారు. కందుకూరు పట్టణ బూడిదపాలెం చెందిన షేక్ అబ్దుల్ రెహమాన్ ఆపరేషన్ నిమిత్తం ఐఎఫ్‌సి ఫౌండేషన్ సభ్యులు కందుకూరు పట్టణ తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లుని సంప్రదించగా ఆయన వైద్యం కోసం 5,000 సాయం అందజేశారు. ఐఎఫ్‌సి ఫౌండర్ షేక్ షంషీర్ పిడీకిటి వేంకటేశ్వర్లుకి ధన్యవాదాలు తెలిపారు.



లాంగ్ జంప్‌లో 'ప్రకాశం' విద్యార్థిని ప్రతిభ

ప్రజాశక్తి-కందుకూరు : జెఎన్‌టియు కె పరిధిలోని ఇంజనీరింగ్ కాలేజీల అంతర కళాశాల బాలుర-బాలికల అథ్లెటిక్స్ విభాగం పోటీలలో తమ విద్యార్థిని సౌజన్య లాంగ్ జంప్‌లో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుందని ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాల కరస్పాండెంట్ కంచర్ల రామయ్య గురువారం తెలిపారు. యూనివర్సిటీ తరఫున జాతీయస్థాయి పోటీలకు ఎంపిక చేసేందుకు ఈ పోటీలను నిర్వహించారుసౌజన్య లాంగ్ జంప్‌లో ప్రథమ స్థానాన్ని 100 మీటర్ల రన్నింగ్ రేసులో నాలుగో వ స్థానంలో నిలిచింది.త్వరలో జరగబోయే కబాడీ సెంట్రల్ జోన్ పోటీలకు ప్రకాశం టీమ్ ఎంపికైందని పి.డి రవికుమార్ తెలిపారు.



కందుకూరు డివిజన్‌లో జోరు వర్షం..

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు డివిజన్లో వర్షాలు కొనసాగుతున్నాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజల జీవనానికి అంతరాయం కలుగుతుంది. గత నాలుగు రోజులుగా వర్షాలు కురుస్తున్న విషయం తెలిసిందే. కందుకూరు డివిజన్లో గురువారం 274.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. డివిజన్ లోని కొండాపురం మండలంలో 17 మిల్లీమీటర్లు, వరికుంటపాడు మండలంలో 4.2 మిల్లీమీటర్లు ,ఉలవపాడు మండలంలో 45. 2 మిల్లీమీటర్లు, గుడ్లూరు మండలంలో 32. 2 మిల్లీమీటర్లు,వలేటివారి పాలెం మండలంలో 23 మిల్లీమీటర్లు, కందుకూరు మండలంలో 55.4 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. ఎడతెరిపి లేకుండా జల్లులు జల్లులుగా కురుస్తున్న వర్షంతో ప్రజలు పనులు చేసుకోవడానికి అంతరాయం కలుగుతుంది. కందుకూరు పట్టణంలోని రోడ్లపై వర్షం నీరు ప్రవహించింది. కందుకూరు పరిసర ప్రాంతాలలోని వాగులు, వంకలు ప్రవహిస్తూ కనిపించాయి.

గుడ్లూరు రూరల్ : ఇటీవల కురిసిన మూడు రోజుల భారీ వర్షాల కారణంగా గుడ్లూరు గ్రామం నుంచి రాజుపాలెం అమ్మవారిపాలెం అగ్రహారం గ్రామాలకు వెళ్లే రహదారి మధ్యలో ఎలికేరు ఉధృతంగా ప్రవహిస్తోంది. ప్రజలు, విద్యార్థులు, రైతులు రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గుడ్లూరు నుండి చేమీడిదపాడు, స్వర్ణజపురం కష్టాపురం భీమవరం కు వెళ్లే మార్గమధ్యంలో ఉన్న ఎలికేరు చిన్నపాటి వర్షానికి నీరు ప్రవహించడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. దీనిపై శాశ్వత బ్రిడ్జిలను నిర్మించాలని గుడ్లూరు మండలం, రైతు సంఘం నాయకులు దామా కిష్టయ్య తెలిపారు.



కందుకూరు ఆర్‌టిసి బస్టాండులో నిలిచిన నీరు

డిప్యూటీ స్పీకర్‌కు 'ఇంటూరి' అభినందనలు

ప్రజాశక్తి-కందుకూరు : ఆంధ్రప్రదేశ్ శాసనసభలో గురువారం శాసనసభ డిప్యూటీ స్పీకర్‌గా ఉండి ఎంఎల్ఎ కనుమూరి రఘురామకష్ణంరాజు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనకు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు అభినందనలు తెలిపారు.



వర్షపు నీరు తొలగింపు

ప్రజాశక్తి - లింగసముద్రం :అల్పపీడనం కారణంగా గత మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు పెద్దపవని గ్రామం ఎస్‌టి కాలనీలో వర్షపు నీరు చేరి కాలనీవాసులు ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయాన్ని కాలనీ వాసులు టిడిపి నాయకుడు షేక్ కరిముల్లా తెలిపారు. కరిముల్లా తన సొంత జెసిబి ద్వారా కాలువలను తీయించి వర్షపు నీరు వెళ్లేలా చేశారు. తాము చెప్పిన వెంటనే స్పందించి సైడ్ కాలువలు తీయించినందుకు ఎస్టి కాలనీవాసులు కతజ్ఞతలు తెలిపారు.

శిక్షణ తరగతులు

ప్రజాశక్తి - లింగసముద్రం : మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం జరుగునున్న జిపిడిపి శిక్షణ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు,అధికారులు హాజరుకావాలని మండల పరిషత్ అభివద్ధి అధికారి కట్టా శ్రీనివాసులు గురువారం ప్రకటనలో తెలిపారు. ఎంపిపి, జడ్పిటిసి, ఎంపిటిసిలు, మండల స్థాయి అధికారులు ,సర్పంచులు,పంచాయతి కార్యదర్శులు, విఒఎలులు తదితరులుహాజరు కావాలన్నారు. అభివద్ధి ప్రణాళికలకు సంబంధించి శిక్షణ జరుగుతుందన్నారు.

రైతులకు అవగాహన

ఉలవపాడు :మండలంలోని కరేడు పంచాయతీలోని అలాగా పాలెం, టెంకాయ చెట్ల పాలెం, బట్టల సోమయ్య పాలెం గ్రామాల్లో లో వేరుశనగలు సామూహిక ప్రథమ శ్రేణి ప్రదర్శన క్షేత్రాలను అమలు పరిచారు. గురువారం నాడు జాతీయ ఆహార భద్రత మిషన్ లో భాగంగా వేరుశనగ సాగులో ఖర్చు తగ్గించి అధిక దిగుబడి సాధించడానికి పోషకాలు యాజమాన్యం సమగ్ర సస్యరక్షణ పై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. శాస్త్రవేత్త హెడ్ డా.జి ప్రసాద్ బాబు పాల్గొని మాట్లాడారు.

నెహ్రూ జయంతి వేడుకలు

ప్రజాశక్తి-నెల్లూరు :నేటి సోషల్‌మీడియా యుగంలో పుస్తక విలువలు ప్రతి విద్యార్థి తెలుసుకోవాల్సిన ఆవశ్యకత ఉందని జిల్లా విద్యాశాఖాధికారి బాలాజీరావు అన్నారు. గురువారం 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు జిల్లావ్యాప్తంగా ప్రారంభం కాగా, స్థానిక రేబాలవారివీధిలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న డిఇఒ మాట్లాడారు. ఎస్‌ఈ గంగాధర్, జిల్లా సమాచారపౌర సంబంధాలశాఖ అధికారి కె సదారావు, ప్రముఖ కవి పెరుగు రామకష్ణ, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కుమార్‌రాజామాట్లాడారు. సివిల్ ఇంజనీర్ రామకష్ణ, ఎన్ఆర్ఐ శ్రీనివాస్ ఉన్నారు.

తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రు జన్మదినాన్ని పురస్కరించుకుని 14న బాలల దినోత్సవాన్ని వేడుకగా జరుపుకుంటారని మేయర్ స్రవంతిజయవర్ధన్ తెలిపారు. గురువారం మద్రాస్ బస్టాండ్ కూడలిలోని జవహర్ లాల్ నెహ్రు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. నెహ్రూ సేవలను కొనియాడారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు చేవూరు దేవకుమార్ రెడ్డి మద్రాస్ బస్టాండ్ వద్ద ఉన్న నెహ్రూ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

ఉలవపాడు : స్థానిక శాఖ గ్రంధాలయంలో బాలల దినోత్సవ వేడుకలు జరిగాయి. జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. గ్రంథ పాలకుడు డి. కోటేశ్వరరావు మాట్లాడారు. విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులకు అల్పాహారం పంపిణీ చేశారు.

తోటపల్లిగూడూరు :విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో పాటు చదువుపై దష్టి కేం ద్రీకరించి జీవితంలో పైకి రావాలని అదానీ కష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జగదీష్ పటేల్ పేర్కొన్నారు. గురువారం ముత్తుకూరులోని అదానీ వి ద్యా మందిర్‌లో జరిగిన బాలల దినోత్సవ కార్యక్రమం లో సిఇఒ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అదానీ విద్యా మందిర్ ప్రి న్సిపాల్ జె. శ్రీనివాసరావు, ఎకెపిఎల్ కార్పోరేట్ అఫైర్స్ హెడ్ కె ఎం రామ్, తదితరులు పాల్గొన్నారు.

కందుకూరు : 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవంలో భాగంగా కందుకూరులో నెహ్రూ జయంతి వేడుకలు జరిగాయి. జడ్పీహెచ్ బాయ్స్ స్కూల్ హెడ్మాస్టర్ నరసింహమూర్తి, రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ దండోరా దాసు నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. హెచ్ఎం నరసింహ మూర్తి మాట్లాడారు.నెహ్రూ జయంతిని పురస్కరించుకుని గురువారం కందుకూరు వాసవి క్లబ్బుల ఆధ్వర్యంలో కష్ణ నగర్ కాలనీ లోని విద్యార్థినీ విద్యార్థులకు వాటర్ బాటిల్స్, బాల్స్, బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. వాసవి క్లబ్ లెజెండ్స్ ప్రెసిడెంట్ సేవా హృదయ రవ్వా శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

బిఆర్ ఆక్స్‌ఫర్డ్‌లో.. బిఆర్ ఆక్స్ఫర్డ్ ఒలింపియాడ్ స్కూల్‌లో గురువారం"బాలల దినోత్సవ" వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ఆక్స్ ఫర్ విద్యాసంస్థల ఛైర్మన్ ఉన్నం. భాస్కరరావు మాటా ్డారు. పాఠశాల డైరెక్టర్ బాలభాస్కర్, కరస్పాండెంట్ బండి. వెంకటేశ్వర్లు ,కాలేజీ డైరెక్టర్ బి నరేంద్ర, డీన్, ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు ఉన్నారు.



నెల్లూరులో..



కందుకూరులో..

ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి -నెల్లూరు డెస్క్: నెల్లూరులోని ప్రశాంతి నగర్, బ్రహ్మానందపురంలో ఉన్న అవెన్యూస్ సీనియర్ సెకండరీ స్కూల్లో బాల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నెల్ కాస్ట్ డైరెక్టర్, అవెన్యూ సీనియర్ సెకండరీ స్కూల్ వ్యవస్థాపకురాలు పొన్నవోలు దివ్య రెడ్డి హాజరయ్యారు. విద్యార్థులను అభినందించారు. ప్రీ స్కూల్ విద్యార్థులు, ఒకటి,రెండు, తరగతుల విద్యార్థులు తొలుత తమ డాన్స్‌తో ఆకట్టుకున్నారు. బుధవారం ప్రీ ప్రైమరీ ఒకటి రెండు తరగతులకు పోటీలు నిర్వహించి వాళ్లకు అవెన్యూస్ స్కూల్ వ్యవస్థాపకురాలు దివ్య రెడ్డిఅందజేశారు. ఈ కార్యక్రమానికి అవెన్యూస్ సీనియర్ సెకండరీ స్కూల్ చైర్మన్ పెనుబల్లి బాబు నాయుడు, స్కూల్ కరస్పాండెంట్ పెనుబల్లి కష్ణ చైతన్య, స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్వేత సంధ్య మరియు వైస్ ప్రిన్సిపాల్ పి.సురేష్ కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రీ స్కూల్ ఇన్‌ఛార్జి సహనాజ్ తమ ఉపాధ్యాయ బందంతో కలిసి నిర్వహించారు.



విద్యార్థులకు బహుమతులు

జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల గంగపట్నంలో గురువారం బాలల దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో భాగంగా ఆటల పోటీలు నిర్వహించారు విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ బహుమతులను పెనుబల్లి రామ కష్ణయ్య నాయుడు రవణమ్మ ట్రస్ట్ తరపున పెనుబల్లి కష్ణ చైతన్య అవెన్యూ స్కూల్ కరస్పాండెంట్ నెల్లూరు వారు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ కంసాని గోపి, వేనాటి వినయ్, దండిగుంట వంశీ కంసాని మల్లికార్జున రెడ్డి పాఠశాల యాజమాన్యం కమిటీ సభ్యులు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మధుమేహం నివారణకు సూచనలు

ప్రజాశక్తి -నెల్లూరు డెస్క్ : దత్తాత్రేయులు డాక్టర్ రామచంద్రారెడ్డి ప్రజావైద్యాశాల సీనియర్ వైద్యులు పవర్ ప్లాంట్ ప్రజేంటేషన్ మధుమేహం నివారణకు ద్వారా అవగాహన కల్పించారు. నగరంలోని జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో జెవివి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగిన డాక్టర్ శ్రీ నాయక్ ఆధ్యక్షతన వహించారు. జెవివి జిల్లా అధ్యక్షులు యం పి.సి.ఉదయ్ భాస్కర్, డాక్టర్ కాలేషా సాహేబ్, డాక్టర్ శ్యామ్ ప్రసాద్, డాక్టర్ యం.డి.రఫి, డాక్టర్ భాషా , శేషారెడ్డి విజ్ఞాన కేంద్రం ఇన్చార్ నగేష్ , కుట్టి కాలేజీ కుసుమ కుమారి తదితరుల పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ దత్తాత్రేయ

ఇంటి వద్దే కేన్సర్ పరీక్షలు


ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :ఇంటి వద్దనే క్యాన్సర్ వ్యాధి పరీక్షలు చేసే ప్రక్రియకు ప్ర భుత్వం శ్రీకారం చుట్టిందని డిఎంహెచ్ఒ డాక్టర్ పెంచల య్య పేర్కొన్నారు. గురువారం ఆయన తోటపల్లిగూడూ రు మండలం వరిగొండ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రా న్ని సందర్శించారు. డాక్టర్ పెంచలయ్య మాట్లాడారు.డిఎస్ఒ డాక్టర్ భాస్కర్, ఎ న్.సీ.డి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శాంతి, డాక్టర్ వినుత, డాక్టర్ నవీన్, పిహెచ్సీ ఎంఒఎస్ డాక్టర్ రాధిక, డాక్టర్ పి. అశోక్, పిహెచ్సీ సూపర్వైజర్స్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

మొక్కుబడిగా శిక్షణ తరగతులు

ప్రజాశక్తి -వలేటివారిపాలెం :మండల పరిషత్ కార్యాలయంలో గురువారం జరిగిన శిక్షణ తరగతులు మొక్కుబడిగా జరిగాయి.. 2024 25 ఆర్థిక సంవత్సరానికి గ్రామ పంచాయతీలలో అభివద్ధి ప్రణాళికలపై శిక్షణా తరగతులు నిర్వహించాలని ఉన్నతాధికారులు నుంచి ఆదేశాలు ఉన్నాయి. ఈ శిక్షణకు ఎంపీటీసీలు సర్పంచులు జడ్పిటిసిలు మండల స్థాయి అధికారులు పంచాయతీ కార్యదర్శులు హాజరు కావాలి.21 మంది సర్పంచులు ఉండగా అందులో నలుగురు సర్పంచులు మాత్రమే ం హాజరయ్యారు.

విస్తారంగా వర్షాలు .. మెట్ట పంటలకు మేలు

ప్రజాశక్తి - లింగసముద్రం : మండలంలో గత రెండు రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా లేకుండా వర్షాలు పడడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈపాటికి మెట్ట పైర్లు పొగాకు,మిర్చి మినుము సాగు చేసుకున్న రైతులకు ఈ వర్షం ఉపయోగ పడుతుందని చెబు తున్నారు.



వ్యవసాయానికి 9 గంటలు విద్యుత్ సరఫరా

ప్రజాశక్తి-నెల్లూరు : వ్యవసాయ వినియోగదారులకు తొమ్మిది గంటల విద్యుత్ సరఫరా ఇవ్వాలని జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ వి.విజయన్ ఆ శాఖ అధికారులకు తెలిపారు.9 గంటల మెరుగైన విద్యుత్ సరఫరా రైతులకు ఇవ్వాలని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ,జిల్లా పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారన్నారు. గురువారం నగరంలోని విద్యుత్తు భవన్‌లో రూరల్ డివిజన్ అధికారులతో రివ్యూ మీటింగ్ నిర్వహించారు.రూరల్స్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏ. సోమశేఖర్ రెడ్డి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ రాము,భాను నాయక్,చిన్న స్వామి నాయక్, సుబ్రమణ్యం, అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్ సుబ్బారావు, ఏడుకొండలు , అసిస్టెంట్ ఇంజనీర్ టెక్నికల్ ధనలక్ష్మీ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

ప్రజాశక్తి-కందుకూరు : పట్టణంలో కోవూరు రోడ్డులో గాయత్రి ఒలంపియాడ్ స్కూల్ దగ్గర్లో ఆటో డీకోట్టడంతో ఆంజనేయులు (42) అనే వ్యక్తి దుర్మరణం చెందాడు. ఆంజనేయులు తన ఇంటి వద్ద నుంచి తెల్లవారుజామున 5.30 గంటల సమయంలో కొవూరు రోడ్డులో నడుచుకుంటూ వెళ్తుండగా యాక్సిడెంట్ జరిగినట్లు స్థానికులు తెలిపారు. . యాక్సిడెంట్ చేసిన ఆటో అగకుండా వెళ్లిపోయింది. యాక్సిడెంట్ జరిగిన ప్రదేశాన్ని కందుకూరు పట్టణ ఎస్ఐ సాంబశివయ్య పరిశీలించి వాళ్ల బంధువులకు తెలియజేసి ప్రభుత్వ ఆస్పత్రికి మృతదేహాన్ని తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పెరిగిన రాళ్లపాడు నీటిమట్టం

ప్రజాశక్తి - లింగసముద్రం :రాళ్లపాడు ప్రాజెక్టు నీటిమట్టం 17.2 అడుగులకు చేరింది. ప్రాజెక్టు ఎగువ ప్రాంతం నుండి నీటి ప్రవాహంతో పాటు సోమశిల ప్రాజెక్టు నుండి 30 క్యూసెక్కులు నీరు ప్రాజె క్టులోకి రావ డంతో గురు వారం సాయం త్రాడికి నీటిమట్టం 17.2 అడుగులకు పెరిగిందని ప్రాజెక్ట్ అధికారులు చెప్పారు. ఎగువ ప్రాం తంలో వర్షాలు పడితే నీటిమట్టం పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

నేడు కార్తీక దీపోత్సవం

నెల్లూరు :41వ డివిజన్, గణేష్ ఘాట్ లో నేడు కార్తీక మహా దీపోత్సవ కార్యక్రమం రమణీయంగా నిర్వహిస్తున్నట్లు ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, సింహపురి కార్తీక దీపోత్సవ సమితి సభ్యులు పేర్కొన్నారు. గురువారం గణేష్ ఘాట్ ప్రాంతంలో కార్తీక మహా దీపోత్సవ కార్యక్రమ నిర్వహణకు చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు.

చెరువు పోరంబోకు భూమిలో సీడ్ బాల్స్

ప్రజాశక్తి-మర్రిపాడు: మండలంలోని బెడుసుపల్లి గ్రామంలో ఎస్‌ఎన్ ఐలార్డ్ సంస్థ ఎఫ్ఇఎస్ సంస్థ సంయుక్త సిబ్బంది ఆధ్వర్యంలో ఉమ్మడి వనరుల అభివృద్ధి భాగంగా సర్వే నెంబర్ 698 చెరువు పోరంబోకు భూమిలో సీడ్ బాల్స్ వేసే కార్యక్రమాన్ని సర్పంచ్ ఎం హరిబాబు యువిఎఎస్ కమిటీ సభ్యులు నిర్వహించారు. 4000సీడ్ బాల్స్ ను పొలాల్లో చల్లారు. కార్యక్రమం లో సంస్థ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ బి నాగార్జున, కమ్యూనిటీ రిసోర్స్ ఆంథోనీ బాబు, సుబ్బారావు, కేశవ నారాయణ, రాజేంద్రప్రసాద్, ఆది నారాయణ, శ్యామల పాల్గొన్నారు.

ఎన్నికలు పటిష్టంగా నిర్వహించాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: ఈ నెల 23న జరగున్న సాగునీటి సంఘాల ఎన్నికలను ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పకడ్బందిగా నిర్వహించాలని తెలుగుగంగ ఎస్‌డీ రమణారెడ్డి పేర్కొన్నారు. ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో ఆత్మకూరు ఇరిగేషన్ సర్కిల్ పరిధిలోని 8 మండలాల తహశీల్దార్లు, ఎంపీడీఓలు, వ్యవసాయశాఖ, ఇరిగేషన్ అధికారులకు ఒక్క రోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇరిగేషన్ సర్కిల్ పరిధిలో ఆత్మకూరు, ఉదయగిరి నియోజకవర్గాల్లో 99 సాగునీటి సంఘాలు ఉన్నాయని, ఇప్పటికే ఆయా సంఘాలకు సంబంధించి ఓటర్ల జాబితాలను ప్రచురించడం జరిగిందని వివరించారు. ఆయా శాఖల అధికారులు తమకు కేటాయించిన విధుల పకడ్బందీగా నిర్వహించి ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు ఇరిగేషన్ ఈఈ వెంకటేశ్వర్లు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాల నివారణపై అవగాహన

ప్రజాశక్తి-కావలి: మత్తు పదార్థాల వలన కలిగే అనర్థాలు వాటి నియంత్రణ పై విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించడం జరిగింది. 6,7వ తరగతులకు జాతీయ నాయకుల గురించి 8,9,10వ తరగతులకు పర్యావరణం పరిరక్షణ, స్వచ్ఛభారత్, మత్తు పదార్థాల వలన కలిగే అనర్థాలు దాని నియంత్రణను ఏ విధంగా చేయాలనే ప్రశ్నాంశాలను ఇవ్వడం జరిగింది. ఈ వ్యాసరచన పోటీల్లోప్రథమ,ద్వితీయ, తృతీయ బహుమతులు వచ్చిన వారికి ముఖ్య అతిథులైన కావలి పట్టణ రెండవ పోలీస్ స్టేషన్ సిఐ గిరిబాబు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సి.ఐ.గిరిబాబు మాట్లాడుతూ, తల్లిదండ్రులు కష్టపడి కూలి పనులు చేసుకుని మిమ్మల్ని చదివిస్తున్నారు కాబట్టి మీరు బాగా చదవాలన్నారు. ఈ వయసులో మాయమాటలు చెప్పే మోసగాళ్ళ వలలో పడకూడదన్నారు. తల్లిదండ్రుల మాటలను గురువుల మాటలను మాత్రమే వినాలన్నారు. విద్యార్థులకు బహుమతులు అందించిన శ్రీకాంత్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. రిటైర్డ్ డిప్యూటీ తహశీల్దార్ సిరాజ్ మొగల్ మాట్లాడారు.


బహుమతి అందజేస్తున్న దృశ్యం

ఘనంగా సైన్స్ ఫేర్

ప్రజాశక్తి-కావలి: కావలి మండలం గౌరవరం వద్ద ఉన్న ఆర్.ఎస్.ఆర్.ఇంటర్నేషనల్ స్కూల్లో సైన్స్ ఫేర్ కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉమ్మడి నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ పార్టీ అధ్యక్షులు, మాజీ వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి,ఆర్.ఎస్. ఆర్. ఇంటర్నేషనల్ స్కూల్ కరస్పాండెంట్ మాజీ శాసనసభ్యులు, కావలి నియోజకవర్గం ఇన్‌ఛార్జి రామిరెడ్డి ప్రతాప్ కుమార్. రెడ్డిలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైన్స్ ఫేర్ లో ప్రదర్శించబడిన వివిధ ప్రాజెక్ట్ లను పరిశీలించి, విద్యార్థులతో సంభాషించారు.సీ.బీ.ఎస్.ఇ. వారిచే సూచింపబడిన ఎక్స్పెరిమెంటల్ ఎడ్యుకేషన్ విధానం ఇప్పటి తరానికి ఎంతో అవసరమని విద్యార్థులను అభినందించారు.కార్యక్రమం లో స్కూల్ యాజమాన్యం సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సోషల్ మీడియా కార్యకర్తలపై నిష్పక్ష పాతంగా వ్యవహరించాలి

ప్రజాశక్తి-కావలి: సోషల్‌మీడియా, సానుభూతిపరులపై నిష్పక్షపాతంగా వ్యవహరించాలని కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డితెలిపారు. బుధవారం కావలి డిఎస్‌పి ఎం.శ్రీధర్ ను కలిసి కావలి పట్టణం లో వైసిపి సోషల్ మీడియా కార్యకర్తల పై మీడియా సాను భూతిపరుల పై పోలీసులు నిస్పక్షపతంగా వ్యవహరించాలని కోరారు. పోలీసులకువైసీపీ కార్యకర్తలు సోషల్ మీడియా వ్యక్తులు కూడా ఫిర్యాదులు అందజేస్తారని, వాటిని కూడా పరిశీలించమని కోరారు. తప్పు ఒకసైడే ఉండదని, రెండు సైడ్లు తప్పు ఉంటుందని తమ పైన అతి ఘోరంగా పోస్టులు పెట్టారన్నారు. వాటిపైగా కూడా కంప్లైంట్లు ఇస్తా మని చెప్పారు.డిఎస్పీ ఏకపక్షంగా నిర్ణయం తీసుకోకుండా నిస్పక్ష పాతంగా వ్యవహరించమని కోరారు.వైఎస్ఆర్ సోషల్ మీడియా వారిని అధికార పార్టీ సూచనలతో, సరైన కారణం లేకుండా నిర్బంధించడం, అనవస రంగా కొట్టడం, దుర్భాష లాడడం జరుగుతుందని డిఎస్‌పి దృష్టి కి తీసుకువచ్చారు.డీఎస్పీ పై తమకు నమ్మకం ఉందని, త్వర లో వీటిపై చర్యలుతీసుకుంటారని ఆశిస్తున్నా మన్నారు..ఒక వేళ న్యాయం చేయకపోతే న్యాయపరంగానే పోరాడుతామని తెలిపారు.కార్యక్రమంలో వైసీపీ నాయకులు దామిశెట్టి శ్రీనివాసులు నాయుడు, కేతిరెడ్డి శివ కుమార్ రెడ్డి,కొమరి రాజు, దామిశెట్టి సుధీర్ నాయుడు,తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ సోషల్ యాక్టివిస్ట్ రాజేష్‌కు కాకాణి, రామిరెడ్డిల పరామర్శ

ప్రజాశక్తి-కావలి: పట్టణం లోని 11 వ వార్డు వైసిపి వార్డు ఇన్‌ఛార్జ్, సోషల్ మీడియా యాక్టివిస్ట్ అయిన ఆత్మకూరి రాజేష్,ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా, కాలయాపన చేస్తూ అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేఖంగా సోషల్ మీడియాలో పోస్ట్ లు పెట్టాడనే నెపంతో ఇటీవల అన్యాయంగా కేసులు పెట్టి, మాటి మాటికి పోలీస్ స్టేషన్ కు ఎంక్వైరీ పేరుతో పిలిచి వేదిస్తుండడంతో విషయం తెలుసుకుని బుధవారం రాజేష్ ని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి బాధితుడి ఇంటికి వెళ్లి పరామర్శించారు.ఈ సందర్భంగా పార్టీ తరుపున అన్ని విధాలుగా అండ గా ఉంటామని హామీ ఇచ్చారు. పోలీస్ లు సోషల్ మీడియా యాక్టివిస్టులపై అన్యాయంగా కేసులు పెట్టి వేధించడం దారుణ మన్నారు. ఈ చర్యలకు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో కావలి పట్టణ వైఎస్ఆర్సిపి నాయకులు కే. శివకుమార్ రెడ్డి, కనమర్లపూడి వెంకట నారాయణ, మండలి కృష్ణా రావు, పరుసు మాల్యాద్రి పాల్గొన్నారు.


పరామర్శిస్తున్న మాజీ మంత్రి కాకాణి, రామిరెడ్డి

పోసాని కృష్ణ మురళి పై ఫిర్యాదు

ప్రజాశక్తి-కావలి.: సినీ నటుడు,దర్శకుడు,వైసీపీ నేత పోసాని కృష్ణ మురళిపై కావలి డిఎస్పీ శ్రీధర్ కు కావలి టిడిపి నేతలు,కావలి టీవీ5 ప్రతినిధి చిలకపాటి మనోహర్ ఫిర్యాదు చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ బి.ఆర్.నాయుడుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన సినీ నటుడు,దర్శకుడు,వైసీపీ నేత పోసాని కృష్ణ మురళి పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.ఒక రైతు కుటుంబం నుంచి వచ్చి సమాజంలో గౌరవ మర్యాదలతో ఉంటూ టీవీ.5. ఛానల్,హిందూ ధర్మం భక్తి ఛానల్ చైర్మన్ గా కొనసాగుతున్న బి.ఆర్. నాయుడుపై వ్యక్తిగత హననం చేస్తూ, పోసాని వ్యాఖ్యల పట్ల పోలీసులు కఠినంగా వ్యవహరించాలన్నారు. కార్యక్రమంలో గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు , దావులూరు దేవకుమార్ , తిరివిధి ప్రసాద్, చవల రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ మోసం

ప్రజాశక్తి-కావలి: సూపర్ సిక్స్ పథకాలన్నీ మోసపూరితమని మాజీ మంత్రి,కాకాణి గోవర్ధన్ రెడ్డి అన్నారు. గురువారం కావలి పట్టణంలోని మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి నివాసము నకు విచ్చేసిన సందర్భంగా నిర్వహించిన పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం 14 లక్షలు కోట్లు అప్పు చేసినట్లుగా చెప్పి, తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాటైన తరువాత 10 లక్షల కోట్లు అప్పు చేసినట్లుగా, అదే చంద్రబాబు నాయుడు అసెంబ్లీ సాక్షిగా 6,46,000 కోట్లు అప్పు అని వాస్తవాలు చెప్పే పరిస్థితిలో లేకుండా అన్ని అబద్ధాలు చెబుతూ కాలం గడుపుతున్నారని విమర్శించారు.బడ్జెట్లో సూపర్ సిక్స్ పథకాలకు ఏ విధమైన నిధులు కేటాయించబడ లేదని, ఇక ఆ పథకాలకు స్వస్తి చెప్పినట్లేనన్నారు.

ధరలు తగ్గే వరకూ పోరాటం ఆగదు

సిపిఎం నాయకుల హెచ్చరిక

నిత్యావసర ధరలు, ట్రూఅప్ ఛార్జీలు, స్మార్ట్ మీటరు బిగింపు విధనాలను ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని లేదంటే ప్రజా పోరాటాలు ఉధృతం చేస్తామని సిపిఎం నాయకులు హెచ్చరించారు. వర్షాన్ని సైతం లెక్క చేయకుండా జిల్లా వ్యాపితంగా తహశీల్దార్ల కార్యాలయాల ఎదుట ధర్నాలు నిర్వహించారు. అనంతరం అధికారులకు వినతిపత్రాలు సమర్పించారు.


కోవూరులో


మర్రిపాడులో


ఎఎస్‌పేటలో


ఆత్మకూరులో


కావలిలో


అనంతసాగరంలో


బుచ్చిరెడ్డిపాలెంలో


ఇందుకూరుపేటలో


బిట్రగుంటలో


కొడవలూరులో


ముత్తుకూరులో


ఉదయగిరిలో


మనుబోలులో


వెంకటాచలంలో

ప్రజాశక్తి-కోవూరు

కోవూరు తహశీల్దారు ఆఫీస్ వద్ద జరిగిన ధర్నాలో,వినియోగదారులపై మోపిన కరెంటు ఛార్జీల భారాన్ని వెనక్కి తీసుకోవాలని ఆ భారం ప్రభుత్వమే బరాయించాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జొన్నలగడ్డ వెంకమరాజు డిమాండ్ చేశారు. గత ప్రస్తుత ప్రభుత్వాలు మోపిన లక్ష 20 వేల కోట్ల భారాలు మోపి ప్రజల నుంచి వసూలు చేయడం సరికాదని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విచ్చల విడిగా బెల్ట్ షాపులు వెలుస్తున్నాయని ఇప్పుడున్న ప్రభుత్వం గతంలో స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించి ఇప్పుడు ఏర్పాటుచేయడం అన్యాయం అన్నారు. ప్రజా అవసరాలకు మాత్రమే ఉచిత ఇసుకను అందించాలన్నారు. టిప్పర్లకు అనుమతిఇవ్వకూడదన్నారు. ఉపాధి నిధులతో పల్లెల్లో 200 రోజులు పనిని చూపాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గండవరపు శేషయ్య, బుజ్జయ్య,పెద్దన్న ఎస్‌కెబాబు, సురేష్, ఆఫ్రోజ్, యు.వి.రమణయ్య, చాన్ బాషా, మల్లికార్జునరెడ్డి, గోవర్ధన్, శివ, శ్రీనివాసులు, పాతిమా, రత్నమ్మ, మబ్జాని, వెంకటేష్, మాబాష తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మర్రిపాడు

ప్రజాసమస్యలు పై ప్రజాపోరు కార్యక్రమంలో భాగంగా చివరి రోజు తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేసి మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సాయి కిరణ్ కు సిపిఎం ప్రజా సంఘాల నాయకులు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలి వెంగయ్య పాల్గొని మాట్లాడుతూ సిపిఎం పిలుపు మేరకుదేశ,రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా పోరు కార్యక్రమాన్నిఅన్ని మండల కార్యాలయాల వద్ద నిర్వహిస్తున్నారు.కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి రహంతుల్లా, సిఐటియు మండల కార్యదర్శి రత్నయ్య, ఐద్వా మండల నాయకురాలు శ్యామలమ్మ, నాయకులు మహమ్మద్ గౌస్, సూర్యనారాయణ, రామయ్య,ప్రభాకర్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ముత్తుకూరు

సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రజా పోరు కార్యక్రమంలో భాగంగా ముత్తుకూరు తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం వినతిపత్రాన్ని రీ సర్వే డిటి శ్రీనివాసులకు అందజేశారు. ఈ ధర్నా నుద్దేశించి సిపిఎం మండల కార్యదర్శి గడ్డం అంకయ్య మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్నటువంటి ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ముత్తుకూరు తహశీల్దార్ కార్యాలయం ఎదుట ప్రజా పోరు కార్యక్రమం పై ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు నక్క రాధయ్య, షేక్ మస్తాన్‌షా, దుంపల ఏడుకొండలు, నక్క శ్యాంప్రసాద్, బ్రహ్మ దేవి మోహన్ రావు, షేక్ సలాం, విజయ్ కుమార్, ఆటో కార్మికులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-విడవలూరు

ప్రజా సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఎన్నికలలో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేయ లేకుండా పోయిందని గురువారం తహశీల్దార్ కార్యాలయం ఎదుట సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు తుళ్లూరు గోపాల్ ఆధ్వర్యంలో మండలంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి తహశీల్దార్ చంద్రశేఖర్ కు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యుత్ ప్రూఫ్ ఆఫ్ చార్జీలు ప్రభుత్వమే భరించాలని, నిత్యావసర సరుకులు ధరలు వెంటనే తగ్గించాలని ప్రభుత్వ కార్యాలయాల్లో ఖాళీగా ఉన్న కేంద్ర రాష్ట్ర శాఖలలో ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలన్నారు.కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి తలారి సురేష్, సిపిఎం నాయకుడు కుడుముల మోహన్, ఏడుకొండలు, శ్రీనివాసులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కొడవలూరు

సిపిఎం నాయకులు తహశీల్దార్ కార్యాలయం ఎదుట నాయకులు సమస్యలు పరిష్కరించాలని ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ధర్నా నుద్దేశించి సిపిఎం జిల్లాకమిటీ సభ్యులు గోనె దయాకర్ మాట్లాడుతూ మండలం రాచర్లపాడు వద్ద ఉన్న సెజ్ భూముల్లో పరిశ్రమలు తీసుకుని వచ్చి స్థానిక నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించా లని, తదితర సమస్యలను పరిష్కరిం చాలని డిమాండ్ చేశారు.కార్యక్ర మంలో సిపిఎం నాయకులు తలారి నరసిం హులు, విడవలూరు దేవానందం, భూలోకం కాంతారావు, బాషా, నాగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి- ఇందుకూరుపేట

ఇందుకూరుపేట తహశీల్దార్ కార్యాలయం వద్ద సిపిఎం మండల కార్యదర్శి మైపాటి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రజాపోరు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని డిప్యూటీ తహశీల్దార్ కు అందించారు. అనంతరం మైపాటి కోటేశ్వరావు మాట్లాడారు.

ప్రజాశక్తి-బిట్రగుంట

నిత్యావసర ధరలను అదుపు చేయడంలో కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని బోగోలు సిపిఎంకార్యదర్శి తుమ్మల వెంకయ్య పేర్కొన్నారు. ప్రజా పోరు కార్యక్రమంలో భాగంగా గురువారం మండల తహశీల్దార్ కార్యాలయానికి వెళ్లి తహశీల్దార్ సురేష్ బాబుకు వినతి పత్రాన్ని అందజేశారు.కార్యక్రమంలో బోగోలు మండల సిఐటియు కార్యదర్శి చల్లా నరహరి, కడనూతల శాఖ కార్యదర్శి పోట్లూరి శ్రీనివాసులు, పోతల రమేష్ , బాదుల్లా, దమ్ము శంకరయ్య, యానాదయ్య, బ్రహ్మయ్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మనుబోలు

సమస్యలు పరిష్కరించాలని తహశీల్దార్ కార్యాలయం ఎదుట సిపిఎం నాయకులు ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో సిపిఎం కార్యదర్శి తలారి దేవదానం, సిపిఎం సీనియర్ నాయకులు కటికాల వెంకటేశ్వర్లు, కొట్టు వెంకటేశ్వర్లు, మాస్ వెంకటేశ్వర్లు, సిఐటియు నాయకులు సుబ్రహ్మణ్యం, రామయ్య, సిహెచ్ ఆదిశేషయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాళెం

వాగ్దానాలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని సిపిఎం బుచ్చిరెడ్డిపాళెం ప్రాంతీయ కమిటీ కార్యదర్శి గండవరపు శ్రీనివాసులు విమర్శించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజాపోరు కార్యక్రమంలో భాగంగా గురువారం తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు మల్లికార్జున, పోతంశెట్టి శ్రీనివాసులు, పుత్తేటి మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

ప్రజశక్తి-కావలి

సిపిఎం ఆధ్వర్యంలో సమస్యలు పరిష్కరించాలని కావలి ఆర్డీవో కార్యాలయం వద్ద నాయకులు ధర్నా నిర్వహించారు.అనంతరం డివిజనల్ పరిపాలనాధికారి ఆర్. సూర్యనారాయణ సింగ్‌కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భం గా సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ, ప్రజా పోరు కార్యక్రమం పట్టణంలో వారం రోజులపాటు నిర్వహించి, ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఈ ధర్నా నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు ఎస్. వెంకయ్య, పి. తిరుపాలు, పట్టణ కమిటీ సభ్యులు యర్రంశెట్టి.కష్ణమోహన్, జి.మధుసూదనరావు, బి.కష్ణయ్యలతో పాటు కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అనంతసాగరం

అధిక ధరలు, విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలనీ కోరుతూ సిపిఎం నాయకులు పోరుయాత్ర నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి డిప్యూటీ తహశీల్దార్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి అన్వర్ బాషా మాట్లాడారు.కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కె జక్రయ్య, గాడి సుధాకర్, గౌస్ బాషా, రహంతుల్లా,నరసింహులు, అంజయ్య, బాలేష్, అరీఫ్, వెంకటేష్, రవి, పెంచలయ్య, శంకరయ్య, మీరా మొహిద్దీన్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

సిపిఎం ఆధ్వర్యంలో నవంబర్ 8 నుండి 14వ తేదీ వరకు ప్రజా సమస్యలపై ప్రజాపోరు కార్యక్రమాన్ని సిపిఎం కేంద్ర కమిటీ పిలుపుమేరకు ఈ కార్యక్రమం నిర్వహించారు... గురువారం సిపిఎం పట్టణ శాఖ ఆధ్వర్యంలో మున్సిపల్ బస్టాండ్ నుండి స్థానిక ఆర్డిఓ ఆఫీస్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.. ఆర్డిఓ కార్యాలయంలో ఆర్డీవో పావని కలిసి వినతి పత్రం సమర్పించారు.. పట్టణ కార్యదర్శి కొప్పోలు డేవిడ్ రాజు, బస్టాండ్ శాఖ కార్యదర్శి ఎస్దాని మాట్లాడారు. కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు ఎం నాగేంద్ర , కృష్ణమోహన్, సాలారుద్దీన్, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

సిపిఎం కేంద్ర కమిటీ పిలుపుతో మండల కార్యదర్శి మొగల్ నిస్సార్ అహ్మద్ నాయకత్వంలో జిల్లా సిపిఎంకమిటీ సభ్యులు లక్ష్మీపతి ఆధ్వర్యంలో పేట మండలంలోని దర్గా సెంటర్ నుంచి స్థానిక తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా బయలుదేరి, ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. నినాదాలు చేసి, ఇచ్చిన హామీలను నెరవేర్చాలని తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో సయ్యద్ అస్లాం, గయాజ్, ఆవాజ్ నాయకులు గౌస్ బాషా, నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి

సిపిఎం ప్రజాపోరు కార్యక్రమం విజయవంతంగా ముగిశాయని సిపిఎం ప్రాంతీయ కార్యదర్శి కోడె రమణయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగాఉదయగిరి తహశీల్దార్ కార్యాలయం ఎదుట సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేపట్టి రైతు సంఘం నాయకులు కాకు వెంకటయ్య ప్రాంతీయ కార్యదర్శి కోడై రమణయ్య మాట్లాడారు.కార్యక్రమంలో కాకు విజయ, రైతులు, స్థానికులు పాల్గొన్నారు.

జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు


కావలిలో


ఆత్మకూరులో

ప్రజాశక్తి-ఆత్మకూర్ అర్బన్

పట్టణంలోని గ్రంథాలయంలో గురువారం ఇన్‌ఛార్జి లైబ్రేరియన్ ఓ శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సరస్వతిదేవి చిత్రపటానికి పూలమాలలు వేసి వారోత్సవాలను ప్రారంభి ంచారు. అనంతరం బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథులతో దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా స్టూడెంట్స్ మోటివేటర్ వెలిశెట్టి నారాయణరావు మాట్లాడుతూ విద్యార్థులు చిన్ననాటి నుంచే గ్రంథాలయాలకు వచ్చి పుస్తకాలను చదవడం అలవాటు చేసుకోవాలని అన్నారు. ఇన్ చార్జి లైబ్రేరియన్ ఓ శ్రీనివాసరాజు మాట్లాడుతూ వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు వివిధ పోటిలు నిర్వహించి ముగింపు రోజున బహుమతి ప్రదానం చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో విశ్రాంత లైబ్రేరియన్ ఏ గోవిందరెడ్డి, వెస్ట్ ఎలిమెంటరి స్కూల్ ఉపాధ్యాయులు గంగాధర్, నాణేల సేకరణ కర్త ఎండీ వాయిజ్, రిటైర్డ్ లైన్ మెన్ ఎం కోటేశ్వరరావు, పీ రమేష్ రెడ్డి, లైబ్రరి రికార్డు అసిస్టెంట్ ఎల్ తనూజ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఇందుకూరుపేట:

మండలం లోని నరసాపురం ఎం వి ఆర్ ఆర్ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. బాలల దినోత్సవం సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించి గెలుపొందిన విజేతలకు ఉపాధ్యాయ బృందం బహుమతులు అందించారు.

ప్రజాశక్తి-విడవలూరు

విడవలూరు లో గురువారం నుంచి గ్రంథాలయ వారోత్సవాలు విడవలూరు శాఖ గ్రంథాలయం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విడవలూరు ఎస్ఐ పి నరేష్, జెడ్‌పి హైస్కూల్ టీచర్ ధనలక్ష్మి విచ్చేసి గ్రంథాలయంలో బాలల దినోత్సవం సందర్భంగా జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు అనంతరం ఎస్ఐ నరేష్ మాట్లాడారు. విద్యార్థులకు స్నాక్స్ పంచిపెట్టారు.

ప్రజాశక్తి-కోవూరు

మండల పరిధిలోని గ్రామాల్లో బాలల దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక జెడ్‌పి బాలికోన్నత పాఠశాలలో లీగల్ సర్వీసెస్ అధారిటీ నిర్వహించిన కార్యక్రమంలో సీనియర్ సివిల్ న్యాయాధికారి చైతన్య మాట్లాడుతూ బాలల కోసం రాజ్యాంగంలోని సెక్షన్ 21 ఏ లో నిర్బంధ ప్రాథమిక విద్యను పొందుపరచారన్నారు. బాలల విద్యాహక్కును కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో వీ రాంబాబు. ప్రధానోపాధ్యాయిని ఝాన్సీ మాట్లాడారు.

ప్రజాశక్తి-కోవూరు

కోవూరు పచ్చిపాలశంకర రెడ్డి గ్రంథాలయ 57వ వారోత్సవాలుప్రారంభం లో భాగంగా గురువారం జవహర లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పిం చారు. ముఖ్య అతిథిగా స్థానిక సర్పంచ్ విజయ పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు పద్మ రేఖ మాట్లాడారు. కార్యక్రమంలో లైబ్రరీయన్ సురేందర్ రెడ్డి, సజీరా, సుబ్బారావు, సత్యనారాయణ, పిల్లలు గ్రంథాలయ పాఠకులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాళెం

బుచ్చిరెడ్డిపాలెం శాఖా గ్రంథాలయంలో 57వ గ్రంథాలయ వారోత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. భారతదేశ మొట్టమొదటి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారిణి కే. మంజులత మాట్లాడుతూ నెహ్రూ విదేశాంగవిధానం ప్రపంచానికే ఆదర్శమన్నారు.కార్యక్రమంలో జిల్లా రిసోర్స్ గ్రూప్ సభ్యులు గండికోట సుధీర్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి

ప్రభుత్వ ప్రయివేటు పాఠశాలలో ఘనంగా నెహ్రూ జయంతి వేడుకలు నిర్వహించారు. గురువారం అందులో భాగంగా ఉదయగిరి ఉర్దూ పాఠశాలలో మండల విద్యాశాఖ అధికారి షేక్ మస్తాన్ వలి తనిఖీ చేసి బాలలదినోత్సవ వేడుకలలో నెహ్రూ కు పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. సెయింట్ మేరీస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన వకృత నృత్యాలు, ఆటల పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఎంఇఒ మస్తాన్ వలి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నవంబర్ 14న మన దేశ మొదటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా బాలల దినోత్సవం జరుపుకుం టామన్నారు. నెహ్రూ కి పిల్లలు అంటే చాలా ఇష్టం అని, పిల్లల కోసం ఆయన ఎన్నో పథకాలు రూపొందించాలని, నెహ్రూ ని అందరూ చాచాజీ అని పిలుస్తారని గుర్తు చేశారు. కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మర్రిపాడు

ప్రజల హృదయాలలో చిరస్మరనీయ స్థానం పొందిన మహనీయుడు జవహర్‌లాల్ నెహ్రూ అని మర్రిపాడు ఇన్‌ఛార్జి గ్రంథ భాండగారి డి. నారాయణ రావు కొనియాడారు.57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభ కార్యక్రమంలో నెహ్రూ సరస్వతీ దేవి చిత్రపటాలకు పూలమాల వేసి స్మరిం చుకున్నారు. అనంతరం నెహ్రు జీవిత విశేషాలు, గ్రంథాలయ వారోత్సవాల ప్రాముఖ్యతను తెలియజేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగాస్థానిక సర్పంచ్ శ్రీమతి బీబ్ జాన్ పాల్గొని పూలమాల వేసి నివాళు లర్పించారు ఈ సందర్భంగా వారోత్సవాల గోడ పత్రికల ప్రదర్శన నిర్వహించి వారోత్సవాల ప్రతిజ్ఞ చేయించారు. మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్, కేజీబీవీ,ఎస్ ఆర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ పాఠశాలల ఆరు ఏడు తరగతుల విద్యార్థిని విద్యార్థులకు ఆంగ్లంలో జంబ్లింగ్ పదాలు తెలుగు పొడుపు కథలకు జవాబులు రాసే పరీక్షలను నిర్వహించారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు చిన్నపరెడ్డి, కిరణ్, కేజీబీవీ ఉపాధ్యాయిని భాగ్యలక్ష్మి ఎస్ ఆర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఉపాధ్యాయనిలు మస్తానమ్మ సుజాత పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి

బాలల దినోత్సవ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెంగళరావు నగర్ లో బయాలజీ ఉపాధ్యాయులు షేక్ షబానా గురువారం శుభదినం తిథి భోజనం విద్యార్థిని విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మధ్యాహ్న భోజన సమయంలో పండ్లు స్వీట్లు తన కుమారుడు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా బయాలజీ ఉపాధ్యాయురాలు షేక్ షబానా మాట్లాడుతూ విద్యపై విద్యార్థుల భావితరాల భవిష్యత్తుపై నమ్మకం కలిగే వారు ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు మధ్యాహ్న భోజన సమయంలో తిథి భోజనం ఏర్పాటుకు ముందుకు రావాలని ఆమె కోరారు.

ఉపాధి హామీని పటిష్టంగా అమలు చేయాలి

ప్రజాశక్తి-కావలి

మండలంలో ఉపాధి హామీ పథకాన్ని పటిష్టంగా అమలు చేయాలని, ఈ సీజన్ లో పంట కాలువలు పూడిక తీయించే పనులు చేపట్టి, ఉపాధి కూలీలకు రోజుకు 600/-లు కూలి వచ్చేవిధంగా చర్యలు చేపట్టాలని కావలి రూరల్ మండలం సిపిఎం, వ్యవసాయకార్మిక సంఘాల ఆధ్వర్యంలో గురువారం కావలి ఎం పి డి ఓ సి హెచ్.శ్రీదేవికి వినతి పత్రంఅందజేశారు.ఈసందర్భంగావ్య. కా. సం. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, తాళ్లూరు మాల్యాద్రి మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ద్వారా పంట కాలువలు పూడిక ఉపాధి కూలీల ద్వారా తీయించి,ఎక్కువ రోజులు పని కల్పించి,కనీసం 200 రోజుల పనిదినాలు కల్పించి, రోజుకు రు. 600/-ల కూలి లభించేట్లు ఏర్పాటు చేయాలని కోరారు.కార్యక్రమంలో సిపిఎం నాయకులు కె. జాన్, వ్య. కా. సం. మండల అధ్యక్ష, కార్యదర్శులు పి. సీతారామయ్య, మారుపూడి రాధా కష్ణయ్య,పార్టీ కార్యకర్తలు బి. రాజేష్,ఎస్. మధు, ఆర్. సీతారామ్ సింగ్,కమలాకర్, తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు ప్రదానం

ప్రజాశక్తి-కావలి

కావలి డీఎస్పీ శ్రీధర్, మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్ కుమార్ లు స్థానిక జవహర్ భారతి కళాశాల లో బాలల దినోత్సవవేడుకల అటల పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. ఇచ్చారు . డాక్టర్ రామ్ సెంటర్ విశ్వోదయ ఆధ్వర్యంలో జవహర్ భారతి ఎంఎం హాలులో బాలల దినోత్సవం సందర్భంగా విశ్వోదయ వ్యవస్థాపకులు, డి.ఆర్. పేరు మీద పట్టణ , మండల స్థాయి పాఠశాలల విద్యార్థులకు ఫ్యాన్సీ డ్రస్ పోటీలు జరిగాయి.ముఖ్య అతిథులుగా పాల్గొన్న డీఎస్పీ శ్రీధర్ , మున్సిపల్ కమీషనర్ జి.శ్రావణ్ కుమార్ లు మాట్లాడుతూ, ఇలాంటి పోటీల వలన విద్యార్థులలోని ట్యాలెంట్స్ సజనాత్మకత బయట పడతాయ న్నారు. ఫ్యాన్సీ డ్రస్ పోటీల విజే తలకు , ఇటీవల జరిపిన సాంస్కృతిక, క్రీడా పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అంద జేశారు. ఈకార్యక్రమం లోవిశ్వోదయ రెక్టార్ వినయకుమార్ రెడ్డి, రామ్ సెంటర్ చైర్మన్ మనోహర రెడ్డి, డైరెక్టర్ తాతిరెడ్డి, ఆర్గనైజర్లు జ్యోతిశ్రీ, ప్రసాద్ రెడ్డి, ఆర్. మాలియాద్రి, జవహర్ భారతి ప్రిన్సిపాల్ పి.సుబ్రహ్మణ్యం నాయుడు తదితరులు పాల్గొన్నారు.